# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశీ పర్యటనలో భాగంగా కెనడాలో ఈరోజు జరిగే జీ-7 శిఖారాగ్ర సదస్సులో పాల్గొంటారు.**

**2. ఎంతమంది పిల్లలున్నా అందరికీ "తల్లికి వందనం" అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**3. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు.**

**4. భారత్ లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యమివ్వనుందని ఐటీ, శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.**

**5. తెలంగాణలో వ్యాయామ విద్య కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన పీఈసెట్ ఫలితాలు ఈరోజు విడుదల కానున్నాయి.**

==========================

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ఈరోజు కెనడాలోని కనాన్‌కిస్ లో జరిగే జీ-7 శిఖారాగ్ర సదస్సులో పాల్గొంటారు. కాగా.. ఈ సమావేశంలో ప్రధానమంత్రి పాల్గొనడం ఇది ఆరోసారి. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సమావేశాలతో పాటు ఇంధన భద్రత, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి అంశాలపై పలు దేశాల నాయకులతో ప్రధానమంత్రి చర్చిస్తారు.

--------------------------

ఎంతమంది పిల్లలున్నా అందరికీ "తల్లికి వందనం" అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో పర్యటించిన ముఖ్యమంత్రి నిన్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ప్రారంభించనున్నామని చెప్పారు. ఆగస్టు 15 నాటికి 250 రకాల ప్రభుత్వ సేవలు వాట్సప్‌లో అందుబాటులో ఉంటాయని ముఖ్యమంత్రి తెలుపుతూ,

వాయిస్ ..22 సెకన్లు

--------------------------

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని నిన్న ప్రారంభించారు. ఈ సమావేశంలో దాదాపు 1500ల మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులతోసంభాషించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ..

వాయిస్ .. 25 సెకన్లు

-------------------------

తెలంగాణ పశుసంవర్థక, మత్స్య, క్రీడా, యువజన సేవలు శాఖల మంత్రిగా..వాకిటి శ్రీహరి నిన్న.. బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం మత్స్యకారుల సామూహిక ప్రమాద బీమాపథకానికి సంబంధించిన ఫైలుపై...తొలి సంతకం చేశారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా.. 2025-26 సంవత్సరానికి తెలంగాణలోని 4 లక్షల 21 వేల 176 మంది మత్స్యకారులకు రాష్ట్ర వాటాగా కోటీ 34లక్షల 70 వేల 893 రూపాయలు చెల్లించే ఫైలుపై సంతకం చేశారు.

-------------------------

భారత్‌లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యమివ్వనుందని ఐటీ, శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లోని కొన్ని మ్యాచ్‌లు విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరుగుతాయని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ పరిణామం రాష్ట్ర క్రీడారంగ ప్రగతిలో ఒక కీలక ఘట్టమని, యావత్ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి వివరించారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లో 89 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించామని పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెట్టుబడి రుణాలు, వడ్డీ లేని రుణాలు ఉచిత గ్యాస్ సిలిండర్ వంటివి అమలు చేస్తోందని మంత్రి వివరించారు.

-------------------------

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిన్న విశాఖపట్నంలో పర్యటించిన ముఖ్యమంత్రి ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పర్యటించనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి సంబంధించిన ఆర్కే బీచ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం యోగా దినోత్సవ ఏర్పాట్లపై సంబంధించిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ,

వాయిస్ 30 సెకన్లు

-------------------------

తెలంగాణలోని 34 వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో వైద్య శాఖపై సంబంధిత అధికారులతో నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వైద్య కళాశాలల్లో సదుపాయాలపై .. క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడేళ్లలో అన్ని వసతులు సమకూర్చాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. ప్రతి నెలా మూడో వారంలో వైద్య, విద్య శాఖలపై సమీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

--------------------------

తెలంగాణలో వ్యాయామ విద్య –బీపీఎడ్ కోర్సులో ప్రవేశానికి ఇటీవల పాలమూరు విశ్వవిద్యాలయం నిర్వహించిన పీఈసెట్ ఫలితాలు ఈ రోజు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ఫలితాలను విడుదల చేస్తారని కన్వీనర్ ఎన్ఎస్ దిలీప్ ఒక ప్రకటనలో తెలిపారు.

మరో వైపు  ఎప్‌సెట్, ఈసెట్, ఐసెట్ కౌన్సెలింగ్‌లకు సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్‌లైన్ కేంద్రాన్నిఅందుబాటులోకి  తెచ్చామని  ఉన్నత విద్యామండలి తెలిపింది. విద్యార్థులు 7660009768 లేదా 7660009769 నంబర్లకు ఫోన్‌చేసి సందేహాలను తీర్చుకోవచ్చన్నారు. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులు, నిపుణులు  సమాధానాలిస్తారని పేర్కొంది.

--------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్…27 సెకన్లు

=====================